# ప్రథమ అధ్యక్షత్వ మరియు దర్శించి బోధించు సందేశములు, మే 2012

## ప్రథమ అధ్యక్షత్వ సందేశము, మే 2012

# జీవితము యొక్క పందెము

అధ్యక్షులు థామస్ ఎస్. మాన్సన్

మనము ఎక్కడ నుండి వచ్చాము? మనము ఇక్కడ ఎందుకున్నాము? ఈ జీవితమును వదలి వెళ్లిన తరువాత మనము ఎక్కడికి వెళతాము? ఇకమీదట ఈ విశ్వవ్యాప్తమైన ప్రశ్నలు జవాబు పొందకుండా ఉండనవసరములేదు.

నా ప్రియమైన సహోదర, సహోదరిలారా, ఈ ఉదయము నేను మీతో నిత్య సత్యములను గూర్చి మాట్లాడాలని కోరుచున్నాను---ఆ సత్యములు మన జీవితాలను సుసంపన్నము చేసి మనల్ని క్షేమంగా ఇంటికి చేరునట్లు చూస్తాయి.

ప్రతీచోటా, జనులు త్వరపడుచున్నారు. విస్తృత ఖండాలు మరియు విశాలమైన సముద్రాల అంతటా శక్తివంతమైన జెట్ విమానం వాటి విలువైన మానవకార్గోను వేగంతో తీసుకెళ్లును అవిధంగా వ్యాపార సమావేశాలు హాజరుకాబడతాయి, బాధ్యతలు తీర్చబడతాయి, సెలవులు ఆనందించబడతాయి, లేక కుటుంబాలు పరామర్శించబడతాయి. ప్రతీచోటా---ఖాళీ దారులు, మోటారు మార్గాలతో కలిపి రహదారులు ప్రతీరోజు వ్యాపారము గురించి మనము త్వరపడినప్పుడు అంతములేనట్లు కనబడు ప్రవాహము మరియు పెక్కు కారణముల కొరకు, ఎక్కువ మిలియన్ల జనులచేత నింపబడిన మిలియన్ల వాహనాలను మోస్తున్నాయి.

ఈ వేగవంతమైన గమనముగల జీవితములో, ధ్యానించే క్షణాల కోసం విలువైన సత్యములను గూర్చి ఆలోచించుటకు కూడ---మనము నిదానిస్తామా?

నిత్య సుగుణాలతో పోల్చినప్పుడు, అనుదిన జీవనములో అధిక ప్రశ్నలు నిజముగా కాకుండా అల్పమైనవిగా ఉన్నాయి. రాత్రి భోజనానికి మనకేమి కావాలి? హాలులో మనము ఏ రంగు వేయాలి? సాసర్ కోసం జానీని మనము చేర్పిద్దామా? ప్రియమైన వారు బాధపడి లేక గాయపడినప్పుడు, మంచి ఆరోగ్యముగల ఇంటిలో వ్యాధి ప్రవేశించినప్పుడు, జీవితపు క్రొవ్వొత్తి కాంతి తగ్గి మరియు అంధకారము భయపెట్టినప్పుడు ఈ ప్రశ్నలు మరియు అటువంటి లెక్కలేని అనేక కష్టకాలములు వచ్చినప్పుడు వాటి ప్రాముఖ్యతను కోల్పోతాయి. మన ఆలోచనలు కేంద్రీకరించబడతాయి, మరియు ఏది నిజముగా ముఖ్యమైనది మరియు ఏది కేవలము అల్పమైనదో మనము సునాయాసంగా తీర్మానించగలుగుతాము.

ఇటీవల నేనొక మహిళను పరామర్శించాను, ఆమె దాదాపు రెండు సంవత్సరాలుగా ప్రాణాంతకమైన వ్యాధితో పోరాడుచున్నది. తన అనారోగ్యానికి ముందు, ఆమె రోజులు తన ఇంటిని పరిపూర్ణముగా శుభ్రపరచుట, దానిని అందమైన మరియు ఖరీదైన ఉపకరణములతో నింపుట వంటి కార్యక్రమాలతో నింపబడేవి. ఆమె తన కేశాలంకరణ చేసే వారివద్దకు వారానికి రెండుసార్లు వెళ్లేది మరియు తన పెద్ద అలమారకు దుస్తులను చేర్చుతూ డబ్బు మరియు సమయాన్ని ఖర్చు చేసేది. ఆమె మనుమలను తక్కువగా ఇంటికి పిలిచేది, ఎందుకనగా ఆమె తన అమూల్యమైనవని భావించిన వస్తువులు విరిగిపోతాయని లేక మరొక విధంగా చిన్న, అజాగ్రత్తగల చేతులలో నాశనమవుతాయని ఎల్లప్పుడు చింతించేది.

తరువాత ఆమె తన మర్త్య జీవితము అపాయంలో ఉందని ఇక్కడ చాలా పరిమితమైన

సమయము తనకు మిగిలి ఉన్నదనే దిగ్భ్రాంతికరమైన వార్త ఆమెకు వచ్చింది. వైద్యుడు కనుగొన్నదానిని ఆమె విన్న క్షణమందు, తనకు మిగిలిన సమయాన్ని తన కుటుంబముతో, స్నేహితులతో మరియు తన జీవితంలో కేంద్రముగా సువార్తతో గడపాలని తక్షణమే ఆమెకు తెలుసు, ఏలయనగా ఇవి ఆమెకు మిక్కిలి అమూల్యమైనవాటిని సూచించును.

బహుశా ఎల్లప్పడు అటువంటి నాటకీయమైన పరిస్థితి ద్వారా కానప్పటికిని, ఒకసారి లేక మరొకసారి అటువంటి స్పష్టత గల సమయాలు మనందరికి వస్తాయి. మన జీవితాలలో నిజముగా ముఖ్యమైనదేమిటి మరియు మనమేలా జీవించాలనే దానిని మనము స్పష్టముగా చూస్తాము.

రక్షకుడు అన్నారు:

"భూమిమీద మీ కొరకు ధనమును కూర్చుకొనవద్దు; ఇక్కడ చిమ్మెటయు, తుప్పను తినివేయును, దొంగలు కన్నమువేసి దొంగిలెదరు.

"పరలోకమందు మీ కొరకు ధనమును కూర్చుకొనుడి, అచ్చట చిమ్మెటయైనను, తుప్పైనను దాని తినివేయదు, దొంగలు కన్నమువేసి దొంగిలరు:

"నీ ధనమెక్కడ నుండునో అక్కడనే నీ హృదయము ఉండును."1

మన లోతైన ప్రతిబింబం లేక గొప్ప అవసర కాలములలో, జీవితపు గొప్ప ప్రశ్నలకు దైవిక స్పందన కోరుతూ, మానవ ఆత్మ స్వర్గం చేరును: *మనము ఎక్కడ నుండి వచ్చాము? మనము ఇక్కడ ఎందుకున్నాము? ఈ జీవితమును వదలి వెళ్ళిన తరువాత మనము ఎక్కడికి వెళతాము?*

ఈ ప్రశ్నలకు జవాబులు విద్యా పాఠ్యపుస్తకాల కవర్ల లోపల, ఇంటర్నెట్ తనిఖీ ద్వారా లేదా బహుళ ఎంపిక జవాబుల యాదృచ్ఛిక ఎంపిక ద్వారా కనుగొనబడవు. ఈ ప్రశ్నలు మర్త్యత్వమును మించినవి. అవి నిత్యత్వమును ఆలింగనము చేసుకున్నవి.

*మనము ఎక్కడ నుండి వచ్చాము?* ఈ ప్రశ్న ప్రతీ మానవ ప్రాణి చేత మాట్లాడబడకపోతే, అనివార్యముగానైనా భావించబడుతుంది.

అపొస్తలుడైన పౌలు మార్సు కొండపైనున్న ఏథేన్సువారికి "మనము దేవుని సంతానమైయున్నాము,"2 అని చెప్పాడు. మన భౌతిక శరీరాలు మన మర్త్య తల్లిదండ్రుల సంతానము అని మనమెరుగుదుము కనుక, పౌలు వ్యాఖ్యానము యొక్క అర్థము కోసం మనము పరిశోధించాలి. "వ్యక్తి ఆత్మ అనేది ఆత్మ మరియు శరీరము."3 ఆవిధంగా ఆత్మ దేవుని యొక్క సంతానము. హెబ్రీయుల పత్రిక రచయిత ఆయనను "ఆత్మలకు తండ్రి"4 అని సూచించెను. మనుష్యులందరి ఆత్మలు అక్షరాల ఆయన "అద్వితీయ కుమారులు మరియు కుమార్తెలు."5

ఈ విషయమును మనము ధ్యానించుట కొరకు ప్రేరేపించబడిన కవులు, కదిలించే సందేశాలను వ్రాసారు మరియు భావాతీతమైన ఆలోచనలను నమోదు చేసారు. విలియమ్ వర్డ్‌వర్త్ ఆ సత్యమును వ్రాసాడు:

మన పుట్టుక ఒక నిద్ర మరియు మరచిపోయేది;
మనతో లేచే ఆత్మ, మన జీవిత నక్షత్రము,
దాని అమరిక వేరొకచోట ఉన్నది,
మరియు దూరము నుండి వచ్చెను:
పూర్తి మతిమరుపుతో కాదు,
పూర్తి దిగంబరత్వముతో కాదు,

కాని మహిమ యొక్క జాడల మేఘములతో మనము వచ్చామా
మన గృహమైన, దేవుని నుండి:
మన శైశవదశలోని మన గురించి పరలోకము ఉన్నది! 6

తల్లిదండ్రులు వారి పిల్లలకు బోధించుటకు, ప్రేరేపించుటకు, నడిపింపును మరియు మాదిరిని ఇచ్చుటకు తమ బాధ్యతను లోతుగా ఆలోచిస్తారు. తల్లిదండ్రులు ఆలోచించుచుండగా, పిల్లలు--ప్రత్యేకంగా యువత---చొచ్చుకొనిపోయే ప్రశ్నను అడుగుతారు, "మనము ఇక్కడ ఎందుకున్నాము?" సాధారణంగా, అది ఆత్మతో మౌనంగా మాట్లాడబడును, మరియు పదమివ్వబడును, "నేను ఇక్కడ ఎందుకున్నాను?"

జ్ఞానియైన సృష్టికర్త భూమిని రూపొందించి, మన గత ఉనికి యొక్క మతిమరుపు తెరతో ఇక్కడ మనల్ని ఉంచినందుకు మనమెంత కృతజ్ఞత కలిగియుండాలి, ఆవిధంగా మనము పరీక్షా సమయమును, మనకోసం దేవుడు సిద్ధపరచిన వాటన్నిటిని పొందుటకు మనము అర్హులగుటకు బదులుగా మనల్ని మనం రుజువు చేసుకొను అవకాశము అనుభవిస్తాము. స్పష్టముగా, భూమిమీద మన ఉనికి యొక్క ఒక ప్రధాన ఉద్దేశము మాంసము మరియు ఎముకలుగల శరీరమును పొందుట. మనము స్వతంత్రత యొక్క వరము కూడ ఇవ్వబడ్డాము. వేయివిధాలుగా, మనకై మనము ఎన్నుకొనుటకు అధికారమివ్వబడ్డాము. ఇక్కడ మనము కష్టపడు పని యాజమాని అనుభవము నుండి నేర్చుకుంటాము. మనము మంచి, చెడుల మధ్య గ్రహిస్తాము. చేదు, తీపికి తేడా చెప్పగలము. మన క్రియలకు పర్యవసానములు జతపరచబడతాయని మనము కనుగొన్నాము.

దేవుని ఆజ్ఞలకు విధేయత ద్వారా, ఆయన ప్రకటించినప్పుడు యేసు చేత చెప్పబడిన "నివాసము" కొరకు మనము అర్హులముకాగలము: "నా తండ్రి యింటి అనేక నివాసములు కలవు, . . . .నేను వెళ్లి మీకు స్థలము సిద్ధపరచిన యెడల నేనుండు స్థలములో మీరును ఉండులాగున."7

"మహిమ యొక్క జీరాడు మేఘములు" మర్త్యత్వములోనికి మనము వచ్చినప్పటికిని, జీవితము నిర్దయగా కొనసాగును. బాల్యము తరువాత యౌవనము వచ్చును, పరిపక్వత ఎప్పడూ చాలా నెమ్మదిగా వచ్చును. జీవితపు మార్గము వెంబడి మనము ప్రయాణము చేసినప్పడు, సహాయము కొరకు పరలోకమువైపు చేరాల్సిన అవసరమును అనుభవము నుండి మనము నేర్చుకుంటాము.

మన  తండ్రియైన దేవుడు, మరియు మన ప్రభువైన యేసు క్రీస్తు పరిపూర్ణతకు మార్గమును గుర్తించారు. నిత్య విలువలను అనుసరించమని మరియు వారు పరిపూర్ణులైనట్లుగా8 పరిపూర్ణులుకమ్మని వారు మనకు సైగచేయుచున్నారు.

పౌలు జీవితమును ఒక పరుగుపందెముతో పోల్చాడు. హెబ్రీయులను అతడు పురికొల్పాడు, "సుళువుగా చిక్కులబెట్టు పాపమును విడిచిపెట్టి, మన యెదుట ఉంచబడిన పందెములో ఓపికతో పరుగెత్తుదము."9

మన ఆసక్తియందు, ప్రసంగి నుండి విజ్ఞతగల సలహాను మనము జారవిడువరాదు: "వడిగలవారు పరుగులో గెలవరు; బలముగలవారు యుద్ధమునందు విజయమొందరు." 10 వాస్తవానికి అంతము వరకు సహించువానికి బహుమానము చెందును.

జీవితపు పరుగుపందెమును నేను ప్రతిబింబించినప్పడు, బాల్య దినముల నుండి కూడ నేను మరొకవిధమైన పందెమును గుర్తుంచుకుంటాను. నా స్నేహితులు, నేను చిన్న చాకులను

చేతిలోనికి తీసుకొని, విల్లో చెట్టు యొక్క మెత్తని చెక్కనుండి, ఆట పడవలని తయారు చేసేవారము. త్రిభుజాకార ఆకారములో పత్తి తెరచాపను స్థానములో ఉంచి, ప్రోవో నది సాపేక్షంగా కల్లోలభరిత జలాలలో ప్రతిఒక్కరు క్రూడ్ క్రాఫ్ట్‌ను పోటీలోఉంచి ప్రారంభించాలి. మేము నది తీరము వెంబడి పరుగెత్తి కొన్నిసార్లు వేగముగా ప్రవాహములో దౌర్జన్యముగా పట్టబడుట మరియు మరికొన్నిసార్లు నీళ్ళు లోతైనప్పుడు శాంతముగా ప్రయాణించుట గమనించేవారము.

ఒక ప్రత్యేక పందెములో ఒక పడవ మిగిలిన వాటన్నిటిని నియమించబడిన ముగింపు రేఖ వైపు నడిపించుటను మేము గమనించాము. హఠాత్తుగా, పెద్ద సుడిగుండము దానిని మోసుకొనివెళ్ళును, మరియు పడవ ప్రక్కకు త్రిప్పబడును మరియు పట్టబడును. చుట్టు, చుట్టూ తిరిగి మోయబడి, పెద్ద ప్రవాహములోనికి తిరిగి దాని మార్గములో వెళ్ళలేకపోయింది. పట్టుకొనే ఆకుపచ్చ నాచు వేళ్ళచేత వేగముగా పట్టబడి, చివరికి అది దానిని చుట్టుముట్టిన ప్రవాహపు వేగముల మధ్య కొలను చివరకు నెమ్మదిలేని విశ్రాంతికి వచ్చును.

బాల్యము యొక్క ఆట పడవలు, స్థిరత్వము కొరకు పట్టె లేదు, మార్గమును నడిపించుటకు చుక్కాని లేదు, శక్తి యొక్క ఆధారము లేదు. అనివార్యముగా, వాటి గమ్యము నదీ ప్రవాహము దిగువ---తక్కువ నిరోధకతగల మార్గము.

ఆట పడవలకు భిన్నంగా, మన ప్రయాణం నడిపింపబడుటకు దైవిక లక్షణాలు మనమివ్వబడినాము. జీవితపు కదిలే ప్రవాహముతో తేలుటకు మనము మర్త్యత్వములో ప్రవేశించలేదు కాని ఆలోచించుటకు, తర్కించుటకు, మరియు సాధించుటకు శక్తితో వచ్చాము.

మనము క్షేమంగా తిరిగి వస్తామని నిశ్చయపరచుటకు ఆయన నడిపింపును మనము పొందగల ఆధారమును ఇవ్వకుండా మన పరలోక తండ్రి మన నిత్య ప్రయాణముపై మనల్ని ఉంచలేదు. నేను ప్రార్థన గురించి మాట్లాడుచున్నాను. ఆ మిక్కిలి నెమ్మదియైన స్వరము నుండి గుసగుసలను గూర్చి కూడ నేను మాట్లాడుచున్నాను; నేను పరిశుద్ధ లేఖనాలను గమనించకుండాలేను, అవి ప్రభువు యొక్క మాటను మరియు ప్రవక్తల మాటలను కలిగియున్నది---ముగింపు రేఖను సమీపించుటకు మనకు సహాయపడుటకు ఇవ్వబడినవి. మన మర్త్య మిషనులో ఎదో ఒక విషయములో, తడబడే అడుగు, పాలిపోయిన నవ్వు, వ్యాధి యొక్క బాధ---గడిచిన వేసవి, శరదృతువు సమీపించుట, శీతాకాలపు వణుకు, మరియు మరణము అని మనము పిలచు అనుభవము కనబడును.

ఆలోచనగల ప్రతి వ్యక్తి పాత యోబు చేత బాగా చెప్పబడిన ప్రశ్నను తనకై తాను అడిగే ప్రశ్న: "మరణమైన తరువాత నరులు బ్రతుకుదురా?"11 ఆ ప్రశ్నను మన ఆలోచనలలో నుండి తీసేయాటానికి ప్రయత్నించుము, అది ఎల్లప్పుడు తిరిగి వస్తుంది. మరణము సమస్త మానవాళికి వస్తుంది. తడబడే అడుగులతో వారు నడిచినప్పుడు వృద్ధులకు అది వస్తుంది. జీవితపు ప్రయాణములో సగము దూరము అరుదుగా సమీపించిన వారిచేత అది వినబడును, మరియు తరచుగా అది చిన్నపిల్లల చిరునవ్వును నిశ్శబ్దము చేస్తుంది.

అయితే మరణమును దాటి ఉనికి ఏమిటి? మరణమే అన్నిటికీ అంతమా? రాబర్ట్ బ్లాచ్‌ఫోర్డ్ తన దేవుడు మరియు నా పొరుగువాడు పుస్తకములో, దేవుడు, క్రీస్తు, ప్రార్థన, మరియు ప్రత్యేకంగా అమర్త్యత్వము వంటి అంగీకరింపబడిన క్రైస్తవ నమ్మకములను బలముగా దాడిచేసాడు.

మరణము మన ఉనికి యొక్క ముగింపని మరియు ఎవరూ మరొకవిధంగా రుజువు చేయలేరని అతడు ధైర్యముగా ఉద్ఘాటించాడు. అప్పుడు ఒక ఆశ్చర్యకరమైన విషయము జరిగింది. అతని నిరాశావాదపు గోడలు హఠాత్తుగా దుమ్ముగా పొడిపొడి అయ్యాయి. అతడు బహిర్గతపరచుటకు విడువబడ్డాడు మరియు ప్రతివాదింపబడలేదు. నెమ్మదిగా అతడు ఎగతాళి చేసి, విడిచిపెట్టిన విశ్వాసమునకు తన మార్గమును భావించసాగాడు. అతని దృక్పథములో లోతైన మార్పు కలుగజేసినదేమిటి? అతని భార్య చనిపోయింది. ఆమె యొక్క మిగిలిన మర్త్య శరీరము ఉంచిన గదిలోనికి పగిలిన హృదయముతో అతడు వెళ్ళాడు. అతడు మిక్కిలిగా ప్రేమించిన ఆమె ముఖమును మరలా చూసాడు. బయటకు వస్తూ ఒక స్నేహితునితో అతడన్నాడు: "అది ఆమెనే, అయినను ఆమె కాదు. సమస్తము మారిపోయింది. అక్కడ ఉన్నది ఏదో తీసివేయబడింది. ఆమె అదేరీతిలో లేరు. ఆత్మ కాని యెడల ఏది వెళ్ళియుండవచ్చు? తరువాత అతడు వ్రాసాడు: "మరణము కొందరు ఊహించినట్లుగా లేదు. అది కేవలము మరొక గదిలోనికి వెళ్ళినట్లున్నది. ఆ మరొక గదిలో మనము.. . . మనము ప్రేమించి కోల్పోయిన ప్రియమైన స్త్రీలను, పురుషులను మరియు మధురమైన బిడ్డలను కనుగొంటాము."12

నా ప్రియమైన సహోదర, సహోదరిలారా, మరణము ముగింపుకాదని మనమెరుగుదుము. ఈ సత్యము జీవించుచున్న ప్రవక్తలచేత బోధింపబడ్డాము. అది మన పరిశుద్ధ లేఖనములందు కూడ కనుగొనబడును. మోర్మన్ యొక్క గ్రంథములో మనము ప్రత్యేకమైన మరియు ఓదార్పునిచ్చే మాటలను చదువుతాము:

"ఇప్పుడు మరణము మరియు పునరుత్థానము మధ్య ఆత్మ యొక్క స్థితిని గూర్చి--ఇదిగో మనుష్యులందరి యొక్క ఆత్మలు ఆ అశాశ్వతమైన శరీరము నుండి వారు వెడలిపోయిన వెంటనే, అవును మనుష్యులందరి యొక్క ఆత్మలు అవి మంచివే కాని లేక చెడ్డవే కాని వారికి జీవమును అనుగ్రహించిన ఆ దేవుని యొద్దకు, ఇంటికి తీసుకొనిపోబడునని, నాకు ఒక దేవదూత ద్వార తెలియజేయబడెను.

"మరియు అప్పుడు ఇది జరుగును, నీతిమంతులైన వారి యొక్క ఆత్మలు పరదైసు అని పిలువబడిన సంతోషము యొక్క స్థితి, విశ్రాంతి యొక్క స్థితి, సమాధానము యొక్క స్థితిలోనికి చేర్చుకొనబడును, అక్కడ వారు వారి సమస్త ఇబ్బందుల నుండి మరియు వారి సమస్త చింత మరియు దుఃఖము నుండి విశ్రాంతి పొందుదురు."13

రక్షకుడు సిలువ వేయబడి, ఆయన శరీరము సమాధిలో మూడు రోజులు ఉంచబడిన తరువాత, ఆత్మ మరలా ప్రవేశించింది. రాయి తీసివేయబడింది, మాంసము, ఎముకలుగల అమర్త్యత్వ శరీరమును ధరించి పునరుత్థానుడైన విమోచకుడు బయటకు నడిచెను.

మరియ మరియు ఇతరులు సమాధిని సమీపించి ప్రకాశించే వస్త్రములు ధరించిన ఇద్దరిని చూచి వారితో మాట్లాడినప్పుడు "మరణమైన తరువాత నరులు బ్రతుకుదురా?" అన్న యోబు ప్రశ్నకు జవాబు వచ్చింది: "సజీవుడైన వానిని మీరెందుకు మృతులలో వెదకుచున్నారు? ఆయన ఇక్కడ లేడు, ఆయన లేచియున్నాడు."14

సమాధిపై క్రీస్తు యొక్క విజయము ఫలితంగా, మనమందరము పునరుత్థానము చెందుతాము. ఇది ఆత్మ యొక్క విమోచన. పౌలు వ్రాసెను: "సూర్యుని మహిమ వేరు, చంద్రుని మహిమ వేరు, నక్షత్రముల మహిమవేరు; మహిమను బట్టియొక్క నక్షత్రమునకును మరియొక నక్షత్రమునకు భేదము కలదు."15

ఇది మనము కోరుకునే సిలెస్టియల్ మహిమ. మనము నివసించాలనే కోరుకునేది దేవుని యొక్క సన్నిధి. అది శాశ్వతమైన కుటుంబము దానిలో సభ్యత్వమును మనము కోరుకొనుచున్నాము. జీవితకాలము ప్రయాసపడుట, వెదకుట, పశ్చాత్తాపడుట, మరియు విజయవంతమగుట ద్వారా అటువంటి దీవెనలు సంపాదించబడాలి.

*మనము ఎక్కడ నుండి వచ్చాము? మనము ఇక్కడ ఎందుకున్నాము? ఈ జీవితమును వదలి వెళ్లిన తరువాత మనము ఎక్కడికి వెళతాము?* ఇకమీదట ఈ విశ్వవ్యాప్తమైన ప్రశ్నలు జవాబివ్వబడకుండా ఉండనవసరములేదు. నేను మాట్లాడిన విషయాలు సత్యమని నా ఆత్మ యొక్క లోతులనుండి మరియు సమస్త వినయముతో నేను సాక్ష్యమిచ్చుచున్నాను.

ఆయన ఆజ్ఞలను పాటించువారి కొరకు మన పరలోక తండ్రి ఆనందించును. తప్పిపోయిన బిడ్డ, జాప్యము చేయు యువకుడు, అవిధేయుడైన యువత, తప్పలు చేయు తల్లి, దండ్రి కోసం కూడ ఆయన చింతిస్తారు: "వెనక్కిరండి. రండి. లోపలికి రండి. ఇంటికి రండి. నాయొద్దకు రండి."

ఒక వారములో మనము ఈస్టరు జరుపుకుంటాము. మన ఆలోచనలు రక్షకుని జీవితము, ఆయన మరణము, ఆయన పునరుత్థానము వైపు మరలుతాయి. ఆయన జీవిస్తున్నాడని, మన విజయవంతమైన రాక కోసం ఆయన ఎదురుచూస్తున్నారని ఆయన ప్రత్యేక సాక్షిగా, నేను మీకు సాక్ష్యమిస్తున్నాను. ఆవిధంగా తిరిగి వచ్చుట మనదగును, మన రక్షకుడు మరియు విమోచకుడైన యేసు క్రీస్తు యొక్క పరిశుద్ధ నామములో ఆమేన్.

వివరణలు


1.మత్తయి 6:19--21.

2.అపొస్తలుల కార్యములు 17:29.

3.సిద్ధాంతము మరియు నిబంధనలు 88:15.

4.హెబ్రీయులకు 12:9.

5.సిద్ధాంతము మరియు నిబంధనలు 76:24.

6.**William Wordsworth,** ***Ode: Intimations of Immortality from Recollections of Early Childhood*** **(1884), 23–24.**

7.యోహాను 14:2--3.

8.మత్తయి 5:48; 3 నీఫై 12:48 చూడుము.

9.హెబ్రీయులకు 12:1.

10.ప్రసంగి 9:11.

11.యోబు 14:14.

12.**See Robert Blatchford,** ***More Things in Heaven and Earth: Adventures in Quest of a Soul*** **(1925), 11.**

13.ఆల్మా 40:11--12.

14.లూకా 24:5--6 చూడుము.

15.1 కొరింథీయులకు 15:40.



**©2012byIntellectualReserve,Inc.**

అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/11. అనువాద ఆమోదము: 6/11.

First Presidency Message, May 2012 యొక్క అనువాదము, Telugu. 10365 421

మన కాలము కొరకు బోధనలు

నాల్గవ ఆదివారము మెల్కీసెదకు యాజకత్వము మరియు ఉపశమన సమాజము యొక్క పాఠములు "మన సమయము యొక్క బోధనలు" ప్రత్యేకించబడినవి. ప్రతి పాఠము, ఇటీవలి ప్రధాన సమావేశములో ఇవ్వబడిన ఒకటి లేక మరెక్కువ సందేశముల నుండి తయారుచేయబడవచ్చును. ఏ సందేశములు ఉపయోగించబడవచ్చునో స్టేకు మరియు జిల్లా అధ్యక్షులు ఎంపిక చేయవచ్చును లేదా ఈ బాధ్యతను బిషప్పు మరియు బ్రాంచి అధ్యక్షులకు అప్పగించవచ్చును. నాయకులు మెల్కీసెదకు యాజకత్వ సహోదరులు మరియు ఉపశమన సమాజ సహోదరీలు ఒకే ఆదివారము ఒకే సందేశములను అధ్యయనము చేయుట యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పవలెను.

నాల్గవ ఆదివారము పాఠములకు హాజరగుచున్న వారు ఇటీవలి సర్వసభ్య సమావేశపు సంచిక యొక్క ప్రతిని అధ్యయనము చేసి తీసుకువచ్చుటకు ప్రోత్సహించుచున్నాము.

ప్రసంగముల నుండి పాఠమును తయారుచేయుటకు సూచనలు

ఈ ప్రసంగము(ల) ను మీరు అధ్యయనము చేయుచుండగా పరిశుద్ధాత్మ మీతో నుండునట్లు మీరు ప్రార్థించుము. ఇతర వనరులు ఉపయోగించి సిద్ధపడుటకు మీరు శోధింపబడవచ్చును. కానీ సమావేశపు సందేశములు అనుమతించబడిన పాఠ్యాంశములు. సంఘము యొక్క ఇటీవల సర్వసభ్య సమావేశములలో బోధించబడిన ప్రకారము సువార్తను నేర్చుకొని దాని ప్రకారము జీవించుటకు ఇతరులకు సహాయము చేయుట మీ యొక్క బాధ్యత.

తరగతి సభ్యుల యొక్క అవసరములను తీర్చు సిద్ధాంతములు మరియు నియమముల కొరకు చూచుచూ ఆ ప్రసంగము (ల) ను పునర్వీక్షించుము. ఈ సత్యములను బోధించుటకు మీకు సహాయము చేయు కథలు, లేఖన ఉటంకములు, మరియు సందేశము(ల) లోని వ్యాఖ్యానముల కొరకు కూడా వెదకుము.

సిద్ధాంతములు మరియు నియమములను బోధించుటకు ఒక పాఠ్య ప్రణాళిక చేయుము. మీ పాఠ్య ప్రణాళిక తరగతి సభ్యులకు సహాయము చేయు ప్రశ్నలను కలిగియుండవలెను:

ఆ ప్రసంగము(ల)లో సిద్ధాంతములు మరియు నియమముల కొరకు చూడుము.

వాటి అర్థమును గూర్చి ఆలోచించుము.

మీకు అర్థమైనదానిని, ఉపాయములను, అనుభవములను మరియు సాక్ష్యమును పంచుము.

ఈ నియమములను మరియు సిద్ధాంతములను వారి జీవితములలో అన్వయించుము.

బోధింపబడిన నెలల పాఠములు

| | |
|---|---|
| నాల్గవ ఆదివారపు పాఠ్య వనరులు | |
| ఏప్రిల్ 2012– అక్టోబరు 2012 | ఏప్రిల్ 2012 సర్వసభ్య సమావేశములో ఇవ్వబడిన ప్రసంగములు |
| అక్టోబరు 2012– ఏప్రిల్ 2013 | అక్టోబరు 2012 సర్వసభ్య సమావేశములో ఇవ్వబడిన ప్రసంగములు |

ఏప్రిల్ మరియు అక్టోబరు నాలగవ ఆదివారపు పాఠములు గత సమావేశము నుండి లేక ఇటీవల జరిగిన దానినుండి ఎంపికచేయబడవచ్చు. ఈ ప్రసంగములు అనేక భాషలలో conference.lds.org నందు లభ్యమగును.

# దర్శించి బోధించు సందేశము, మే 2012

## ఎక్కవలసిన పర్వతాలు

అధ్యక్షులు హెన్రీ బి. ఐరింగ్ చేత
ప్రథమ అధ్యక్షత్వములో మొదటి సలహాదారులు

**మనము యేసు క్రీస్తునందు విశ్వాసము కలిగియున్న యెడల, జీవితములో కష్టతరమైనవి, అదే విధంగా చాలా సులభమైన సమయాలు ఒక ఆశీర్వాదము కాగలదు.**

ఒక సర్వసభ్య సమావేశములో అధ్యక్షులు స్పెన్సర్ డబ్ల్యు. కింబల్ ఎక్కటానికి పర్వతాలను తనకివ్వమని దేవుని అడుగుటను నేను విన్నాను. ఆయనిలా అన్నారు: "మనముందు గొప్ప సవాళ్ళున్నాయి, తీర్చవలసిన పెద్ద అవకాశములున్నాయి. ఆ ఉత్తేజకరమైన విజయావకాశములను స్వాగతించుచున్నాను, మరియు ప్రభువుతో వినయముగా ఇలా చెప్పాలని భావిస్తున్నాను, "ఈ పర్వతమును నాకియ్యుము,' ఈ సవాళ్లను నాకియ్యుము."1

ఆయన ఇదివరకే ఎదుర్కొన్న సవాళ్ళు మరియు దుర్దశలో కొన్ని నాకు తెలుసు కనుక నా హృదయము కదిలింపబడింది. దేవుని యొక్క విలువైన సేవకుడైన ఆయన వలె ఎక్కువగా ఉండాలనే కోరికను నేను అనుభూతిచెందాను. అందుచేత ఒకరాత్రి నా సాహసమును రుజువుచేయుటకు ఒక పరీక్ష కోసం నేను ప్రార్థించాను. దానిని నేను స్పష్టముగా గుర్తుంచుకోగలను. ఆ సాయంత్రము దాదాపు నా హృదయము పగులనంతగా నింపబడినట్లు కనబడిన విశ్వాసముతో నా పడకగదిలో నేను మోకరించాను.

ఒకటి లేక రెండు రోజులలో నా ప్రార్థన జవాబివ్వబడింది. నా జీవితములో మిక్కిలి కష్టమైన శ్రమ నన్ను ఆశ్చర్యపరచింది మరియు వినయునిగా చేసింది. అది నాకు రెట్టింపైన పాఠమునిచ్చింది. మొదట, దేవుడు నా విశ్వాసపు ప్రార్థన విన్నారు మరియు జవాబిచ్చారని నాకు స్పష్టమైన రుజువు కలిగింది. కాని రెండవది, నేను ఒక శిక్షణ ఆరంభించాను అది ఏ ఖరీదు భర్తీ చేయని దానికంటె ఎక్కువగా దుర్దశ నుండి గొప్ప దీవెన రాగలదని ఆ రాత్రి అటువంటి విశ్వాసముతో నేను ఎందుకు భావించానో ఇంకా నేర్చుకొనుట కొనసాగిస్తున్నాను.

అప్పటి నుండి నాకు, నేను ప్రేమించిన వారికి కలిగిన దానితో పోలిస్తే చాలాకాలము క్రితం ఆరోజు నన్ను తాకిన ఆ దుర్దశ నాకిప్పడు చిన్నదిగా కనిపిస్తుంది. ఇప్పడు మీలో అనేకులు శారీరక, మానసిక, మరియు భావావేశ శ్రమలను అనుభవిస్తున్నారు అవి నేను బాగా ఎరిగిన దేవుని యొక్క గొప్ప విశ్వాసుడైన సేవకుడు చేసినట్లుగా మిమ్మల్ని గట్టిగా ఏడ్చునట్లు చేయును. ఆయన బాధగల పడకపై నుండి విచారించుట ఆయన నర్సు విన్నది, "నా జీవితకాలమంతా మంచిగా ఉండుటకు నేను ప్రయత్నించినప్పడు, నాకెందుకు ఇది జరిగింది?"

తన జైలు సెల్‌లో ఉన్న ప్రవక్త జోసఫ్ స్మిత్ కోసం ప్రభువు ఆ ప్రశ్నకు ఎలా జవాబిచ్చారో మీకు తెలుసు:

"నీవు గోతిలో లేక హంతకుల చేతులలో పడవేయబడిన యెడల, మరియు మరణ శిక్ష నీపై జారీ చేయబడినను; లేక నీవు లోతులోనికి వేయబడినప్పటికిని; పెద్ద కెరటం ఉప్పెన నీకు వ్యతిరేకంగా కుట్ర చేసిన యెడల; తీవ్రమైన గాలులు నీ శత్రువుగా మారిన యెడల; పరలోకములు చీకటిని సేకరించి, మార్గమునకు కంచెగా చేయుటకు మూలకములన్నియు ఏకమైనప్పటికినీ; అన్నిటికిపైగా, నీ వెనుక నరకము యొక్క దవడలు వెడల్పుగా నోరు తెరచి కుతూహలంతో చూచినప్పడు, నా కుమారుడా, ఈ విషయాలన్నీ నీకు అనుభవాన్నిస్తాయని

మరియు అవి నీ మేలు కోసమైనవని నీవు తెలుసుకొనుము.
“మనుష్య కుమారుడు వారందరి క్రిందుగా దిగివచ్చెను. నీవు ఆయన కంటె గొప్పవాడవా?
“కాబట్టి, నీ మార్గమును పట్టుకొనుము, మరియు యాజకత్వము నీతో నిలిచియుండును;
ఏలయనగా వాటి సరిహద్దులు ఏర్పరచబడియున్నవి, అవి అధిగమించవు. నీ రోజులు తెలియజేయబడును, మరియు నీ సంవత్సరాలు తక్కువగా లెక్కించబడవు; కాబట్టి, మనుష్యుడు చేయగల దానిని భయపడకుము, దేవుడు నీతో శాశ్వతంగా మరియు ఎల్లప్పడూ ఉండును.”2

శ్రమలు ఎందుకు వస్తాయి మరియు మనమేమి చేయాలను ప్రశ్నకు జవాబు ప్రభువు యొక్క మాటలకంటే మేలైనవి ఏవీ నాకు కనబడవు, ఆయన మన కోసం మనము ఊహించిన దానికంటె అతి భయంకమైన శ్రమలను అధిగమించారు.

ఆయన యందు విశ్వాసమువలన మనము పశ్చాత్తాపపడవలెనని ఆయన ఉపదేశించినప్పడు ఆయన మాటలు మీకు గుర్తున్నాయా:

“కాబట్టి పశ్చాత్తాపపడమని నేను నీకాజ్ఞాపించుచున్నాను, లేని యెడల నా నోటి యొక్క దండము చేత మరియు నా ఉగ్రత చేత మరియు నా కోపము చేత నేను నిన్ను కొట్టెదను, మరియు నీవు అనుభవించు బాధ మిక్కిలిగా ఉండును.

“వారు పశ్చాత్తాపపడిన యెడల వారు బాధింపబడకుండునట్లు, దేవుడైన నేను అందరి కొరకు వీటిని భరించాను.

“కాని వారు పశ్చాత్తాపపడని యెడల వారు నావలె బాధింపబడవలెను;

“ఆ బాధ అందరికంటె గొప్పవాడు, దేవుడైన నన్ను---బాధచేత వణికించెను, ప్రతి రంధ్రము నుండి రక్తము చిందించి, శరీరము మరియు ఆత్మ రెండును బాధపడునట్లు చేసెను, మరియు ఈ చేదు పాత్రను నేను త్రాగి క్రుంగకుండునట్లు అడిగాను---

“అయినప్పటికిని, మహిమ తండ్రికి ఉంటుంది మరియు మనుష్య సంతతికి నా సిద్ధపాట్లను పాలుపంచుకొన్నాను మరియు  ముగించాను.”3

శ్రమల గుండా మరియు పైగా లేచుటకు మార్గము “గిలాదులో గుగ్గిలము”4 ఉన్నదని నమ్ముట అని మరియు “నేను . . . నిన్ను విడువను,”5 అను ప్రభువు వాగ్దానమునందు మీరు, నేను విశ్వాసము కలిగియుండుట. ఒంటరితనము మరియు ఉప్పెనలాంటి శ్రమలుగా కనబడిన వాటియందు మనకు మరియు మనము సేవ చేయువారికి సహాయపడుటకు అధ్యక్షులు థామస్ ఎస్. మాన్సన్ బోధించినది అదే.6

కాని ఆ వాగ్దానముల వాస్తవమునందు విశ్వాసము యొక్క పునాదిని నిర్మించుటకు సమయము అవసరమని కూడ అధ్యక్షులు మాన్సన్ తెలివిగా బోధించారు. అంతము వరకు సహించు  పోరాటమును వదలివేయుటకు సిద్ధపడియున్న ఒకరి మంచము ప్రక్కన ఉండి, నేను చూసినట్లుగా ఆ పునాది కోసమైన అవసరమును మీరు చూచియుండవచ్చు. విశ్వాసము యొక్క పునాది మన హృదయాలలో నాటబడని యెడల, ఓర్చుకొను శక్తి ముక్కలగును.

ఆ దృఢమైన పునాదిని మనము ఏవిధంగా వేయగలమో నాకు తెలిసిన దానిని వివరించుట నేటి నా ఉద్దేశము. రెండు కారణాల కోసం నేను దానిని గొప్ప వినయముతో చేస్తున్నాను. మొదటిది, నేను చెప్పేది గొప్ప దుర్దశ మధ్య పోరాడుచున్న ఒకరికి నిరాశ కలిగించవచ్చు మరియు వారి విశ్వాసపు పునాది ముక్కలగుచున్నట్లు భావించవచ్చు. మరియు రెండవది,

జీవితపు ముగింపుకు ముందు నా యెదుట ఇంకా గొప్ప పరీక్షలు ఉంచబడినవని నేను ఎరుగుదును. కాబట్టి, నేను మీకు ఇచ్చే మందు చీటి అంతము వరకు సహించుట ద్వారా నా స్వంత జీవితములో ఇంకా రుజువు చేయబడాల్సియున్నది.

యువకునిగా నేను క్రొత్త ఇండ్లకు భవన కాంక్రీటు మరియు పునాదుల కాంట్రాక్టరుతో పనిచేసాను. వేసవి వేడిలో ఆకారము కోసం నేలను సిద్ధపరచుట కష్టమైన పని దానిలోనికి కాంక్రీటు కోసం మేము సిమెంటును పోస్తాము. అక్కడ యంత్రాలు ఉండేవికావు. మేము పలుగు, పార ఉపయోగించాము. ఆ రోజులలో భవనాలకు శాశ్వతమైన పునాదులను కట్టుట కష్టమైన పని.

దానికి ఓర్పు కూడ అవసరము. మేము కాంక్రీటు పోసిన తరువాత, అది బాగు చేయబడేవరకు మేము వేచియుంటాము. ఉద్యోగాలు కొనసాగుటను నిలుపుకోవటానికి మేము కోరినంతగా, మేము ఆకారములను తీసివేయకముందు పునాదిని వేసిన తరువాత కూడ వేచివుంటాము. ఒక అనుభవం లేని బిల్డరుకు ఎక్కువగా ఆకట్టుకునేది, విసుగు పుట్టించి, సమయము ఎక్కువ తీసుకునే ప్రక్రియగా కనబడేది పూర్తి చేయబడిన పునాది బలమును ఇచ్చుటకు లోహపు కడ్డీలను జాగ్రత్తగా ఆకారముల లోపల ఉంచుట.

అదేవిధంగా, ప్రతీ జీవితములోనికి వచ్చు తుఫానులను జయించుటకు మన విశ్వాసపు పునాది కోసం నేల జాగ్రత్తగా సిద్ధపరచబడాలి. విశ్వాసము యొక్క పునాది కోసం ఆ దృఢమైన ఆధారము వ్యక్తిగత చిత్తశుద్ధిని కలిగియుండుట.

మన యెదుట ఎంపిక ఉంచబడినప్పుడల్లా, సరియైనదానిని నిరంతరము మనము ఎన్నుకొనుట మన విశ్వాసము క్రింద దృఢమైన పునాదిని సృష్టించును. ప్రతీ ఆత్మ క్రీస్తు ఆత్మ యొక్క ఉచితమైన వరముతో పుట్టారు కనుక అది బాల్యములోని ప్రారంభించబడవచ్చును. ఆ ఆత్మతో మనము దేవుని యెదుట సరియైనది చేసినప్పుడు మరియు ఆయన యెదుట తప్పు చేసినప్పుడు మనము తెలుసుకొనగలము.

అనేక రోజులలో వందలాది ఎంపికలు, దృఢమైన నేలను సిద్ధపరచును దానిపై విశ్వాసము యొక్క మన భవనము కట్టబడును. మన విశ్వాసము యొక్క పదార్థము పోయబడిన దాని చుట్టూ లోహపు ఆకారపు పని దాని నిబంధనలు, విధులు, మరియు సూత్రములతో యేసు క్రీస్తు యొక్క సువార్తను కలిగియున్నది.

శాశ్వతమైన విశ్వాసానికి ముఖ్యమైన వాటిలో ఒకటి నయమగుటకు అవసరమైన సమయాన్ని ఖచ్చితంగా లెక్కకట్టుట. అందుకే నా జీవితములో అంత త్వరగా ఎతైన పర్వతాలను ఎక్కుటకు మరియు గొప్ప పరీక్షల కోసం ప్రార్థించుట అవివేకమైనది.

ఆ నయమగుట కాలప్రయాణము గుండా యాంత్రికంగా జరగదు, కాని దానికి సమయము అవసరము. వయస్సు పైబడుట ఒంటరిగా జరగదు. అది పూర్ణ హృదయము మరియు ఆత్మతో పట్టుదలగా దేవునికి మరియు ఇతరులకు సేవ చేయుట, అది సత్యము యొక్క సాక్ష్యమును విచ్ఛిన్నం కాని ఆత్మీయ బలముకు మార్చును.

ఇప్పుడు, కష్టమైన శ్రమల మధ్యలో ఉన్నవారిని, సమస్యల తాకిడి క్రింద వారి విశ్వాసము క్షీణిస్తున్నట్లు భావించువారిని ప్రోత్సహించాలని నేను కోరుచున్నాను. సమస్య దానికదే బలమునకు మరియు చివరకు దృఢమైన విశ్వాసమును సంపాదించుటకు మీ మార్గము కాగలదు. మోర్మన్ యొక్క గ్రంథములో మోర్మన్ యొక్క కుమారుడు మొరోనై, ఆ దీవెన ఎలా

సంభవించునో మనకు చెప్పను. విశ్వాసము యొక్క చిన్న కొమ్మపై పనిచేయుట కూడ అది ఎదుగుటకు దేవుడు అనుమతించునని అతడు సరళమైన మరియు మధురమైన సత్యమును బోధించెను:

"మరియు ఇప్పుడు, మొరోనై అను నేను, ఈ సంగతులను గూర్చి కొంత మాట్లాడెదను, విశ్వాసము నిరీక్షింపబడిన మరియు చూడలేని సంగతులున్నవని, నేను లోకమునకు చూపెదను, అందువలన మీరు చూచుట లేదు కాబట్టి వాదములాడ వద్దు. ఏలయనగా మీ విశ్వాసము యొక్క పరీక్ష తర్వాత వరకు మీరు ఎట్టి సాక్ష్యమును పొందరు.

"ఏలయనగా క్రీస్తు, ఆయన మృతులలో నుండి లేచిన తరువాత, మన పితరులకు తనను చూపుకొనినది విశ్వాసము ద్వారానైయున్నది, మరియు వారు ఆయనలో విశ్వాసము కలిగియుండువరకు, ఆయన తనను వారికి చూపుకొనలేదు. అందువలన కొంతమంది ఆయనలో విశ్వాసము కలిగియుండుట అవసరమైయుండెను, ఏలయనగా ఆయన లోకమునకు తనను చూపుకొనలేదు.

"కానీ, మనుష్యుల యొక్క విశ్వాసమును బట్టి ఆయన తనను లోకమునకు చూపుకొనెను, మరియు తండ్రి యొక్క నామమును మహిమపరచెను, మరియు వారు చూచియుండని ఆ సంగతుల కొరకు వారు నిరీక్షించునట్లు ఇతరులు దానిద్వారా పరలోకపు బహుమానమందు పాలిభాగస్థులగునట్లు ఒక మార్గమును సిద్ధపరచెను.

"అందువలన మీరు విశ్వాసము మాత్రమే కలిగిన యెడల, మీరుకూడ నిరీక్షణ కలిగియుండెదరు, మరియు బహుమానమందు పాలిభాగస్థులగుదురు."7

ఆ విశ్వాసము యొక్క రేణువు మిక్కిలి విలువైనది మరియు అది మీరు కాపాడవలెను మరియు యేసు క్రీస్తు నందు విశ్వాసమును కలిగియుండుట మీకు సాధ్యమైన మేరకు ఉపయోగించుము. ఆ విశ్వాసము యొక్క శక్తిని ఈవిధంగా మొరోనై బోధించెను: "మరియు ఏ సమయమందైనను, ఎవడైనను వారి విశ్వాసము తరువాత వరకు అద్భుతములను చేయలేదు. అందువలన వారు మొదట దేవుని యొక్క కుమారునిలో విశ్వాసముంచిరి."8

"నా విమోచకుడు జీవిస్తున్నాడని నేనెరుగుదును"9 అను మాటలను నిరంతము పునరావృతం చేయుటకు కేవలము సాధారణమైన సామర్థ్యముతో ఊహించలేని నష్టాలను సహించుటకు అద్భుతముగా తగినంత బలమును పొందిన స్త్రీని నేను పరామర్శించాను. ఆ విశ్వాసము మరియు ఆ మాటల సాక్ష్యము మరుగునపడ్డ మంచులో ఇంకా ఉన్నాయి కాని ఆమె బాల్య జ్ఞాపకాలు చెరిపివేయబడలేదు.

మరొక స్త్రీ సంవత్సరాలుగా తనపట్ల తప్పు చేసిన వ్యక్తిని క్షమించుట తెలుసుకొని నేను ఆశ్చర్యపడ్డాను. నేను విస్మయము చెందాను, మరియు అనేక సంవత్సరాల పగబట్టిన దూషణను క్షమించుటకు మరియు మరచిపోవటానికి ఆమె ఎందుకు ఎంచుకున్నదో నేను అడిగాను. ఆమె నెమ్మదిగా అన్నది, "ఇది నేను ఎప్పటికీ చేసిన కష్టమైన విషయము, కాని నేను దానిని చేయాలని మాత్రమే తెలుసు. అందుచేత నేను దానిని చేసాను." తన పశ్చాత్తాపపడని విరోధిని ఆమె క్షమించిన తరువాత కొన్ని నెలలకు ఆమె మరణమును ఎదుర్కొన్నప్పుడు, ఇతరులను ఆమె క్షమించిన యెడల రక్షకుడు తనను క్షమిస్తారనే ఆమె విశ్వాసము శాంతి మరియు నిరీక్షణగల భావనతో ఆమెను సిద్ధపరచింది.

"నేను అక్కడికి వెళ్లినప్పుడు, పరలోకములో ఏవిధంగా ఉంటుంది?" ఆమె నన్ను అడిగింది.

"విశ్వాసమును సాధన చేయుటకు మరియు క్షమించుటకు మీ సామర్ధ్యమును నేను చూచిన దానినుండి అది మీ కోసం అద్భుతముగా ఇంటికి వచ్చుటగా ఉండునని నేనెరుగుదును," అని నేను అన్నాను.

అంతము వరకు సహించుటకు యేసు క్రీస్తునందు వారి విశ్వాసము సరిపోవునా అని ఇప్పుడు ఆశ్చర్యపడువారికి మరొక ప్రోత్సాహము నావద్దనున్నది. మీరు యౌవనులుగా, బలమైనవారిగా, మీ చుట్టూ ఉన్నవారిని మించి అనుగ్రహించబడిన వారిగా ఉన్నప్పటికిని, ఇంకను మీరు రక్షకుడు చేయు దానిని చేయుటకు మీరు ఎన్నుకొన్నారు, ఇప్పుడు వినుచున్న మీలో మిగిలిన వారిని తెలుసుకొనుటకు నేను దీవించబడ్డాను. జీవితములో మీ స్థానము నుండి క్రిందికి చూసి లేక నిర్లక్ష్యము చేసియుండగల వారి కోసం మీ సమృద్ధి నుండి సహాయపడుటకు మరియు శ్రద్ధ తీసుకొనుటకు మీరు విధానములు కనుగొన్నారు,

కష్టమైన శ్రమలు వచ్చినప్పుడు, ఇప్పుడు మీరు గమనించినట్లుగా వాటిని బాగుగా సహించుటకు విశ్వాసము అక్కడ కట్టబడి ఉండును, కాని క్రీస్తు యొక్క శుద్ధమైన ప్రేమపై మీరు పనిచేస్తున్నారని మరియు రక్షకుడు చేసినట్లుగా ఇతరులకు సేవ చేస్తూ, క్షమించుచున్నానని ఆ సమయమందు మీరు గమనించలేదు. రక్షకుడు ప్రేమించినట్లుగా మరియు ఆయన కొరకు సేవ చేయుట నుండి విశ్వాసము యొక్క పునాదిని మీరు కట్టియున్నారు. ఆయనయందు మీ విశ్వాసము మీకు నిరీక్షణను తెచ్చునట్లు దాతృత్వపు క్రియలకు నడిపించెను.

విశ్వాసము యొక్క పునాదిని బలపరచుట ఎన్నడూ చాలా ఆలస్యము కాదు. అక్కడ ఎల్లప్పుడు సమయమున్నది. రక్షకునియందు విశ్వాసముతో, మీరు పశ్చాత్తాపపడగలరు మరియు క్షమాపణ కోసం వేడుకొనగలరు. అక్కడ మీరు క్షమించే వారు ఒకరున్నారు. మీరు కృతజ్ఞత తెలుపగల ఒకరున్నారు. మీరు సేవ చేసి, పైకెత్తగల ఒకరున్నారు. మీరు ఎక్కడున్నా మరియు మీరు ఒంటరిగా, విడువబడినట్లు భావించినప్పటికిని మీరు దానిని చేయగలరు.

ఈ జీవితములో మీ దుర్దశకు ముగింపును నేను వాగ్దానము చేయలేను. మీ శ్రమలు మీకు ఒక క్షణకాలము మాత్రమే ఉన్నట్లుగా కనబడతాయని నేను మీకు హామీ ఇవ్వలేను. ఈ జీవితములోని శ్రమల లక్షణాలలో ఒకటి గడియారములు వేగము తగ్గించినట్లు చేసి తరువాత దాదాపు ఆగినట్లు కనబడతాయి.

దానికోసం కారణాలున్నాయి. ఆ కారణములను తెలుసుకొనుట అంత ఓదార్పునివ్వవు, కాని అది మీకు ఓర్పుగల భావనను ఇస్తాయి. ఆ కారణములు ఒక వాస్తవము నుండి వస్తాయి: మీకోసము వారి పరిపూర్ణమైన ప్రేమయందు పరలోక తండ్రి మరియు రక్షకుడు కుటుంబాలుగా శాశ్వతంగా జీవించుటకు వారితో ఉండుటకు తగినట్టుగా మీరు ఉండాలని కోరుచున్నారు.

మా అమ్మ దాదాపు 10 సంవత్సరాలు కాన్సరుతో పోరాడింది. చికిత్సలు మరియు శస్త్ర చికిత్సలు చివరికి ఆమె మంచానికి నిర్బంధించబడుట ఆమె శ్రమలలో కొన్ని.

ఆమె తన చివరి ఊపిరిని తీసుకొనుట ఆయన గమనించినప్పుడు, మా నాన్నగారు చెప్పినది నాకు గుర్తున్నది, "ఒక చిన్న బాలిక విశ్రాంతి తీసుకోవటానికి ఇంటికి వెళ్లింది."

ఆమె అంత్య క్రియల వద్ద ప్రసంగీకులలో ఒకరు అధ్యక్షులు స్పెన్సర్ డబ్ల్యు. కింబల్. ఆయన చెల్లించిన నివాళుల మధ్య, ఇలా చెప్పబడిన ఒకటి నాకు గుర్తున్నది: "మిల్డ్రెడ్ చాలాకాలం, చాలా బాధనుభవించింది, ఎందుకనగా శ్రమలు అవసరమైనట్లు ఆమె ఏదైనా తప్ప

చేసియుండవచ్చని మీలో కొందరు అనుకొనవచ్చు." తరువాత ఆయన అన్నారు, "లేదు, ఆమె ఇంకాస్త మెరుగుపెట్టబడాలని మాత్రమే దేవుడు కోరుచున్నాడు." ఆ సమయమందు "అంతమంచి స్త్రీకి అంత మెరుగుపెట్టబడుట అవసరమైన యెడల, నా ముందు ఏమున్నది? అని ఆలోచించుట నాకు గుర్తున్నది.

యేసు క్రీస్తునందు మనము విశ్వాసము కలిగియున్న యెడల, జీవితములో కష్టతరమైనవి మరియు చాలా సులభమైనవి ఒక ఆశీర్వాదము కావచ్చును. అన్ని పరిస్థితులందు, ఆత్మ యొక్క నడిపింపుతో మనము సరియైనది ఎంచుకొనగలము. మనము దానిని ఎంపిక చేసిన యెడల మన జీవితాలను రూపించి నడిపించుటకు మనము యేసు క్రీస్తు యొక్క సువార్తను కలిగియున్నాము. రక్షణ ప్రణాళికలో మన స్థానమును ప్రవక్తలు మనకు బయల్పరచుటతో, మరియు మనము పరిపూర్ణమైన నిరీక్షణ మరియు శాంతిగల భావనతో జీవించగలము. మనము ఒంటరివారము లేక ప్రభువు సేవలో చేర్చబడలేదని ఎన్నడూ భావించరాదు ఎందుకనగా మనము ఎన్నడూ ఒంటరివారము కాదు. మనము దేవుని యొక్క ప్రేమను అనుభూతిచెందగలము. మనల్ని వహించుటకు మన ఎడమవైపు మరియు కుడివైపు దూతలను రక్షకుడు వాగ్దానము చేసారు.10 మరియు ఆయన ఎల్లప్పుడు తన మాటను నిలుపుకుంటారు. తండ్రియైన దేవుడు మరియు ఆయన ప్రియమైన కుమారుడు మన విమోచకుడు జీవిస్తున్నాడని నేను సాక్ష్యమిచ్చుచున్నాను. ఈ సమావేశములో పరిశుద్ధాత్మ సత్యమును నిర్ధారించింది మరియు మీరు దానిని వెదకి, వినినప్పడు, మరియు ఇక్కడున్న ప్రభువు యొక్క అధికారిక సేవకుల సందేశములను తరువాత మీరు చదివినప్పడు, మరలా నిర్ధారించును. అధ్యక్షులు థామస్ ఎస్. మాన్‌సన్ సర్వ ప్రపంచానికి ప్రభువు యొక్క ప్రవక్త. ప్రభువు మీపై కావలికాయుచున్నారు. తండ్రియైన దేవుడు జీవిస్తున్నాడు. ఆయన ప్రియమైన కుమారుడు యేసు క్రీస్తు, మన విమోచకుడు. ఆయన ప్రేమ విఫలముకానిది. దీనిని నేను యేసు క్రీస్తు నామములో సాక్ష్యమిస్తున్నాను.

వివరణలు


1.Spencer W. Kimball, "Give Me This Mountain," *Ensign,* Nov. 1979, 79.

2.సిద్ధాంతము మరియు నిబంధనలు 122:7--9.

3.సిద్ధాంతము మరియు నిబంధనలు 19:15--19.

4.యిర్మీయా 8:22.

5. యెహోషువ 1:5.

6.See Thomas S. Monson, "Look to God and Live," *Ensign,* May 1998, 52–54.

7.ఈథర్ 12:6--9.

8.ఈథర్ 12:18.

9. "I Know That My Redeemer Lives," *Hymns,* no. 136.

10.సిద్ధాంతము మరియు నిబంధనలు 84:88 చూడుము.



© 2012 by Intellectual Reserve, Inc. అన్ని హక్కులు కలిగియున్నది. భారతదేశము నందు ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/11. అనువాద ఆమోదము: 6/11.



Visiting Teaching Message, May 2012 యొక్క అనువాదము, Telugu. 10365 421